మహిళల ఆర్థిక చైతన్యానికి ఆసరా దోహదం

- మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


లిఖితపూడిలో ఆసరా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా వైఎస్సార్ ఆసరా పథకానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని లిఖితపూడిలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా మూడవ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత గొంది, చిట్టవరం, కొత్తనవరసపురం, పాతనవరసపురం, సరిపల్లి, లిఖితపూడి, మల్లవరం, మల్లవరం లంక, కొప్పర్రు, కంసాలిబేతపూడి, గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారని అన్నారు. మహిళలందరూ ఆర్థికంగా నిలదొక్కుకునేలా వైఎస్సార్ ఆసరా పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. నరసాపురం నియోజకవర్గానికి సంబంధించి మూడో విడత ఆసరా కానుకగా 3,777 సంఘాలకు సంబంధించి రూ.15.80 కోట్లు మహిళలకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా రుణమాఫీకి హామీ ఇచ్చారని అందుకు అనుగుణంగా మహిళలు అందరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వృద్ధి చెందాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ప్రసాదరాజు పేర్కొన్నారు. రానున్న రోజుల్లోకూడా మీరంతా మరింత మద్దతు ఇచ్చి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదుగేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా దోహద పడుతున్న తీరును వివరించారు. నరసాపురం మండల జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఎంపీపీ మైలాబత్తుల సోని, బెల్లపు సత్యనారాయణ, పోతురాజు చిట్టిబాబు, కడలి రాంబాబు, కోళ్ల లక్ష్మీ శ్రీను, నల్లి వరలక్ష్మి, గొట్టుముక్కల సుజాత, ఇంజేటి మేరీరత్నం, గమిడి మధు, ఏపీఎం పిప్పళ్ల పద్మ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు మొగల్తూరులో ఆసరా వారోత్సవం

నరసాపురం రూరల్: వైఎస్సార్ ఆసరా 3వ విడత వారోత్సవాలు మంగళవారం మొగల్తూరులో నిర్వహిస్తున్నామని ఐకేపీ ఏపీఎం ఎం.సుభాషిణి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు మొగల్తూరు జాతీయ రహదారి వద్ద గల కుళాయి చెరువు లేఅవుట్‌లో మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాల మహిళా సంఘ సభ్యులకు నిర్వహించే ఈ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఆసరా చెక్కులు పంపిణీ చేస్తారని ఆమె వివరించారు. నాలుగు గ్రామాల డ్వాక్రా సభ్యులు హాజరు కావాలని ఆమె కోరారు.

రక్షణ కవచంలా హెల్మెట్


దిగమర్రు బైపాస్‌రోడ్డులో హెల్మెట్ ధారణ ఆవశ్యకతను వివరిస్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

పాలకొల్లు అర్బన్: హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ కవచంలా పని చేస్తుందని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ అన్నారు. పాలకొల్లు మండలం దిగమర్రు జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సబ్ కలెక్టర్ సూర్యతేజ పాల్గొని వినియోగదారులకు పలు సూచనలు చేశారు. చాలా ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని పోలీస్ నివేదికలు చెబుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఉండడం వల్ల తలకు గాయాలు కాకుండా రక్షించుకోవచ్చన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు మరలా తిరిగి వెళ్లేవరకు తమపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని వాహనదారులు గమనించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో సీఐ కొండవీటి శ్రీనివాసకుమార్, యలమంచిలి ఎస్సై జేఎస్ ప్రసాద్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వసంత నవరాత్రులు

పెనుగొండ: వసంత నవరాత్రులు పెనుగొండ కంచి కామాక్షి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆరో రోజు సోమవారం వాసవీ గీతా మహిళా సమాజం, కామాక్షి మహిళా సేవా సంఘాల ఆధ్వర్యంలో గులాబీలతో అభిషేకం, కుంకుమతో లలితా త్రిశతి నామార్చన, లలితా అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

నరసాపురం రూరల్: మొగల్తూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఆర్‌సీ ఆనంద్‌కుమార్ తెలిపారు. ఎంపీపీ అందే సూర్యావతి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

క్లుప్తంగా

నేడు టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదానం

యలమంచిలి: యూటీఎఫ్ 26వ టాలెంట్ టెస్ట్ విజేతలకు మంగళవారం గుంపర్రు హైస్కూల్లో బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు పోలిశెట్టి క్రాంతికుమార్, ఈద దైవ వరప్రసాద్, పంతం రామ్మూర్తినాయుడు సోమవారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించనున్న ప్రదానోత్సవ సభలో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ పాల్గొంటారని పేర్కొన్నారు. విజేతలకు వారు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ నెల 5న మేడపాడు హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు, స్కూల్ కాంప్లెక్స్‌లో ఐదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించిన సంగతి తెలిసిందే.

కవితా పోటీల్లో విజేత డాక్టర్ బాల చందర్


డాక్టర్ బాలచందర్

పెనుగొండ: అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా పోటీల్లో పెనుగొండకు చెందిన కవి, రచయిత, గాయకుడు తెలుగు శాఖాధిపతి, మానవత అధ్యక్షుడు డాక్టర్ బాలచందర్ విజేతగా నిలిచారు. సోమవారం పెనుగొండలో ఆయన వివరాలు తెలియజేశారు. మహిళా సాధికారత అంశంపై 150 మంది కవులు పాల్గొనగా, టాప్ 20లో విజేతగా నిలిచినట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, బోయి భీమన్న, ట్రస్టు చైర్మన్ బోయి హైమావతి, కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి జి ఈశ్వరి భూషణం చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు తెలిపారు. విజేత బాల చందర్‌ను పలువు అభినందించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకా


కాంభొట్లపాలెంలో పశువులకు టీకా వేస్తున్న పశు వైద్యాధికారి దొమ్మేటి మాధురి

యలమంచిలి: పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పశువుల కొట్టాల వద్దకు వెళ్లి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారని మండల పశు వైద్యాధికారి దొమ్మేటి మాధురి తెలిపారు. డాక్టర్ మాధురి మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా ఏప్రిల్ 24వ తేదీ వరకు ఉచితంగా ఈ టీకాలు ఉచితంగా వేయిస్తుందన్నారు. టీకా వేసే రోజున ఆయా గ్రామాల వెటర్నరీ అసిస్టెంట్లు, వలంటీర్ల ద్వారా పాడి రైతులకు సమాచారం అందిస్తామన్నారు. మండలంలోని 32 గ్రామాల్లో 8,888 పశువులు ఉండగా ఈ రెండు రోజుల్లో 210 పశువులకు టీకాలు వేసినట్లు ఆమె వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్‌లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ఆకివీడు: మీ ఆరోగ్యం, మీ చేతుల్లోనే ఉందని సీడీపీఓ ప్రాజెక్టు అధికారిణి విజయరత్నం చెప్పారు. స్థానిక సరోజినీనాయుడు బాలికోన్నత పాఠశాలలో సోమవారం పోషణ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీడీపీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోషక విలువలు కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పోషకాలున్న ఆహారం అందజేస్తోందని చెప్పారు. ఆహారంతో పాటు పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఎనీమియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పడాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, స్కూళ్లలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అవగాహన కల్పిస్తున్నామని విజయరత్నం చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రత్నకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత


104 వాహనాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ, చీఫ్‌విప్ ముదునూరి


తూర్పుపాలెంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసాపురం రూరల్: ప్రజారోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సర్కార్ కీలక అడుగులు వేస్తోందని సబ్ కలెక్టర్ సూర్యతేజ, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రివద్ద కొత్తగా మంజూరైన రెండు 104 వాహనాలను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడుకు తోడు పెద్దెత్తున 108, 104 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. 104 సర్వీసుల్లో సమూల మార్పులు చేసిన ప్రభుత్వం హెల్త్‌కేర్, డెలివరీకి తదితర వాటికి సైతం సౌకర్యవంతంగా ఉండే విధంగా అత్యున్నత ప్రమాణాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వసతులతో తీర్చిదిద్దిన వాహనాలను ప్రతి పీహెచ్‌సీకి ఒక్కోటి చొప్పున ప్రభుత్వం కేటాయించిందన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఇప్పటికే రెండు 104 వాహనాలను ఉండగా కొత్తగా మరో రెండు వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసిందన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని వెల్‌నెస్ సెంటర్ల ద్వారా గ్రామాల్లోనే అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నరసాపురంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించామన్నారు. జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కామన నాగిని, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, దొంగ మురళీకృష్ణ, కడలి రాంబాబు, కామన బుజ్జి పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో వైద్యం

పెనుగొండ: ప్రజారోగ్య సంరక్షణ ప్రభుత్వ బాధ్యతగా పేదలకు వైద్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుగొండ మండలానికి కేటాయించిన 104 కొత్త వాహనాన్ని తూర్పుపాలెంలో సోమవారం ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువెళ్లి అండగా నిలవాలన్న లక్ష్యంతో సీఎం జగన్ ఫ్యామిలీ డాక్టర్ వంటి వినూత్న పథకాన్ని ప్రవేశ పెట్టడమే కాకుండా, 104 వాహనాలను ప్రతి మండలానికి అదనంగా కేటాయించి వైద్య సేవలనందిస్తున్నారన్నారన్నారు. కార్యక్రమంలో ఆచంట, పెనుగొండ ఏఎంసీ చైర్మన్లు చిల్లే లావణ్య, వెలగల వెంకట రమణ(మిస్సీ), పోడూరు ఎంపీపీ సబ్బితి మురళి, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, మండల కన్వీనర్లు పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరక్టరు పోతుమూడి రామచంద్రరావు, చేనేత కార్పొరేషన్ డైరక్టరు అందే నాగ బసవన్న, నాలుగు మండలాలకు చెందిన ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పాలకొల్లు అర్బన్: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎంపీపీ చిట్టూరి కనక లక్ష్మి అన్నారు. పాలకొల్లు నియోజకవర్గానికి మంజూరైన రెండు 104 వాహనాలను సోమవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఇప్పటికే పాలకొల్లు నియోజకవర్గంలో 2 వాహనాలు ఉండగా మరో 2 వాహనాలను అదనంగా అందజేశారన్నారు. ఈ వాహనాల్లో డాక్టర్‌తో పాటు నర్సింగ్ స్టాఫ్, అవసరమైన మందులతో గ్రామాల్లోకి వెళ్లి వైద్య సేవలందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జి ప్రభాకరరావు, మెడికల్ ఆఫీసర్లు డా.నవ్యజీవన్, డా.ప్రభాకరరెడ్డి, డా.పిల్లి వెంకటనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి, ఆరోగ్య విస్తరణాధికారులు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

గరగలమ్మ డ్రెయిన్ ప్రక్షాళనకు చర్యలు


సిద్ధాంతంలో గరగలమ్మ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: సిద్ధాంతంలో సమస్యాత్మకంగా మారిన గరగలమ్మ డ్రెయిన్‌ను సత్వరం ప్రక్షాళన చేపట్టాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. ఇటీవల సిద్ధాంతంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు దృష్టికి సిద్ధాంతం ప్రజలు గరగలమ్మ డ్రయిన్ ముంపు సమస్యను తీసుకువచ్చారు. సోమవారం సిద్ధాంతంలో ఆయన పర్యటించి డ్రెయిన్ పరిశీలించారు. సత్వరం పూడిక పనులు చేపట్టాలని, డ్రెయిన్ ఆక్రమణలు తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇలపర్రులో రహదారిలో ప్రవహించే మురుగు డ్రెయిన్ పూడిక పనులు చేపట్టాలన్నారు. సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగకంగా ఉన్న చెరువు పూడిక పనులకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, సర్పంచ్‌లు చింతపల్లి గనిరాజు, యర్రంశెట్టి బుజ్జి, సొసైటీ చైర్మన్ బలువు కృష్ణమూర్తి, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు, పార్టీ ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కంకిపాటి డేవిడ్, దంపన బోయిన బాబూరావు, నక్క కృష్ణ, సామ్యూల్, కొండయ్య, బలువు కేదారి, సుతాపల్లి సత్తిబాబు, కుడిపూడి రామకృష్ణ, కేశవరపు గణపతి, పూర్ల్ల శ్రీను, కడలి శ్రీను, కుడిపూడి సుబ్రహ్మణ్యం, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాల భవనానికి శంకుస్థాపన


మార్టేరు శివరావుపేటలో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

పెనుమంట్ర: మార్టేరు శివరావుపేటలో నాడు-నేడు పథకంలో రూ.13 లక్షలతో నిర్మించే ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బైరెడ్డి సత్తిబాబు, వసంతలక్ష్మీ దంపతులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టా కుమారిరాము, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ అల్లం భాస్కరరెడ్డి, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు వైఎస్సార్ సీపీ నాయకులు కోనాల బాబ్జిరెడ్డి, పాలసత్తి సోమిరెడ్డి, వెలగల శతృఘ్నరెడ్డి, వెలగల నారాయణరెడ్డి, సత్తికాయల ప్రతాప్ పాల్గొన్నారు.

వడ్డీ రాయితీని వినియోగించుకోండి

భీమవరం(ప్రకాశంచౌక్) : భీమవరం మున్సిపాలిటీకి, ఒక ప్రైవేటు విద్యాసంస్థకు ఆస్తిపన్ను విషయమై దశాబ్దకాలంగా కోర్టులో కేసు జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ మినహాయింపు విషయాన్ని ఆయా యాజమాన్యం వారికి వివరించగా రూ.47,19,855 ఆర్‌టీజీఎస్ ద్వారా అసలు మొత్తం చెల్లించారు. ఈ సందర్భంగా భీమవరం కమిషనర్ సబ్బి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ మినహాయింపును పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా 3 రోజులు మాత్రమే సమయం ఉందని, పన్నులు చెల్లించి వడ్డీ మినహాయింపు లబ్ధి పొందాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వో డి.సోమశేఖర్, ఆర్ఐ ఎస్.కృష్ణమోహన్, అడ్మిన్ సెక్రటరీ టి.మాణిక్యం, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

పూలపల్లిలో భారీ అన్న సమారాధన


పూలపల్లిలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న చెల్లెం ఆనందప్రకాష్, మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయని, సహపంక్తి భోజనాలు చేయడం వలన ఆత్మీయతానురాగాలు వృద్ధి చెందుతాయని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో నూతనంగా పునర్నిర్మించిన గంటాలమ్మ, దేవుళ్లమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన భారీ అన్న సమారాధనను ఆనందప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాలు వడ్డించారు. సుమారు 6వేల మంది భక్తులకు మాంసాహారంతో పాటు పిండి వంటలతో ప్రసాదాలు భక్తులకు సిద్ధం చేసి వడ్డించారు. ట్రస్టుబోర్డు చైర్మన్ ఉనికెల శ్రీనివాసరావు, రామంజలి దంపతులకు అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆగర్రు సొసైటీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, గ్రామ పెద్దలు గంటా వెంకన్న, దొమ్మేటి శ్రీనివాసరావు, కడలి ఆంజనేయులు, కోళ్ల వెంకట్, కొండేటి కొండయ్య, ఉనికెల పెద్దిరాజు, గంటా నరసింహమూర్తి, దొమ్మేటి లోకేష్ పాల్గొని భక్తులకు సేవలందించారు.

నేడు ఉపాధి పనులపై విచారణ

పాలకోడేరు : ఉపాధి హామీ పథకం కింద 2021-2022 ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులకుగాను ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు సామాజిక తనిఖీ సభలు నిర్వహించినట్లు ఎంపీడీవో గంగాధరరావు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 28న కార్యాలయంలో విచారణ జరుపుతామని ఎంపీడీవో తెలిపారు.

బీసీ వెల్ఫేర్ జేఏసీ మహిళా అధ్యక్షురాలిగా విమల


పెచ్చెట్టి లక్ష్మీ విమలను సత్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

పాలకొల్లు అర్బన్: బీసీ వెల్ఫేర్ జేఏసీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా పెచ్చెట్టి లక్ష్మీ విమలను వ్యవస్థాపక అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు నియమించారు. ఈ సందర్భంగా లక్ష్మీ విమలను పాలకొల్లుకి చెందిన బీసీ సంఘ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీల కతీతంగా బీసీ సామాజిక ప్రయోజనాలకు తన వంతు కృషి చేస్తానని లక్ష్మీ విమల తెలిపారు. ఈకార్యక్రమంలో పైలా రాజశ్రీ, కుసుమే ఝాన్సీ హేమలత, పితాని లక్ష్మి, వి భరణి, కాసా విజయ భవాని, డి లక్ష్మి, మాముదూరు మణి, షేక్ వలీ, యు సత్యసుధాకర్, రాయపూడి భవాని ప్రసాద్, స్వయంవరపు శ్రీమన్నారాయణ తదితరులు విమలను అభినందించారు.

స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి


స్పందనలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ

నరసాపురం రూరల్: స్పందనలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ ఎం సూర్యతేజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల నుంచి అందిన 38 ఫిర్యాదులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సమస్యపై స్పందనలో రెండోసారి ఫిర్యాదు రాకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.